

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి

## జానారెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి

- బీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి

గుర్రంపోడు, నవంబర్ 23: 40 ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్న జానారెడ్డి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆస్ట్రేలియా దేశ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో కమలానెహ్రూ ఆసుపత్రి నిర్మించిన సమయంలో జానారెడ్డి రాజకీయాల్లో లేరని, బీఈడీ కాలేజీ కూడా జానారెడ్డి కంటే ముందుగానే మంజూరైందని అన్నారు. పదేండ్ల నుంచి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువకుడు, విద్యావేత్త, స్థానికంగా అందుబాటులో ఉండే నోముల భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో, ఇప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలు పోల్చుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో నోముల భగత్ చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుందని తెలిపారు. ఎన్ఆర్ఐలు సాయిరాం, వినయ్‌గౌడ్, వీరేందర్, శ్రీవేకర్‌రెడ్డి, సాయిల రవి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రావు, పృథ్వీరాజ్, వెంకట్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## పత్తి దొంగలు అరెస్ట్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 23: రైతులు పండించిన పత్తిని రాత్రి సమయాల్లో చోరీ చేస్తున్న దొంగలను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. నాగార్జునసాగర్ సీఐ భీసన్న తెలిపిన వివరాల మేరకు.. రైతులు సాగుచేసిన పత్తిని తీసి పొలాల్లోనే నిల్వ ఉంచడాన్ని గమనించిన మండలంలోని తునికినూతలతండాకు చెందిన రమావత్ మేగా, రమావత్ హాతీరాం, రమావత్ నరేష్, రమావత్ దత్తులు రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో పత్తి బస్తాలను ఎత్తుకెళ్లేవారన్నారు. ఈ నిందితులు ఈనెల 10వ తేదీన పెద్దవూర మండలంలోని కుంకుడచెట్టుతండాలో 16 పత్తి బస్తాలను, ఈనెల 15న రంగుండ్ల, పిల్లిగుండ్లతండాల్లో 15బస్తాలను, ఈ నెల 17న అనుముల మండలం పాలెం గ్రామంలో 7 పత్తి బస్తాలను చోరీ చేసి వా టిని పెద్దవూరలో రూ.80వేలకు అమ్ముకున్నట్లు తెలిపారు. ఈ మేరకు రైతుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టామన్నారు. గురువారం నెల్లికల్ ఎక్స్‌రోడ్డు వద్ద పో లీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వాహనాల్లో వెళ్తున్న వీరిని పట్టుకొని విచారించగా పత్తిని దొంగతనం చేసినట్లు ఒప్పు కున్నారు. ఆ వాహనాలను, వారి వద్ద నుంచి రూ.80వేలను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కై నిడమనూరు కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ అంధకారమే

- సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ఆలోచించి ఓటేయాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్



త్రిపురారంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, పక్కన ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవవంబర్ 23: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మళ్లీ అంధకారమేనని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని చెన్నాయి పాలెం, అల్వాలపాడు, సత్యంపాడుతండా, వస్రాంతండా, గుడితండా, దుబ్బతండా, మాటూరు, చౌళ్లతండా, బడాయిగడ్డ, డొంకతండా, ఇస్లావత్‌తండా, రూప్లాతండా, కూన్యా తండా, అప్పలమ్మగూడెం, టీక్యాతండా, మంగల్‌తండా, బొ ర్రాయిపాలెం, గుడ్డితండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ సబ్బండవర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. నేడు రాష్ట్రం లో కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీలు నీటి మూటలే అని ఎద్దేవా చేశారు. అందరూ ఆలోచించి ఓటేసి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రెండున్నరేండ్లలో జరిగిన అభివృద్ధి మీకండ్ల ముందే కనిపిస్తుందన్నారు. మీ ఇంట్లో ఒకడిగా ఉన్న నన్ను ఆశీర్వదించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలని సూచించారు.

### గ్రామాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌తో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు. వర్షంలో కూడా ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్న స్థితి చూస్తుంటే నోముల భగత్ కుమార్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని తేలిపోయిందన్నారు.

### గిరిజన పక్షపాతి సీఎం కేసీఆర్

గిరిజనుల పాలిట పక్షపాతి సీఎం కేసీఆర్ అని ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ అన్నారు. నోము ల భగత్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు గిరిజనులను మరిచిపోయారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనభవన్ కట్టించి సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గిరిజనులంతా కారు గుర్తుపై ఓటు వేసి భగత్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ జానయ్య, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మి, రైతుబంధు జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్యాం సుందర్‌రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయ రాంనాయక్, కోటేష్‌యాదవ్, వెంకన్నయాదవ్, సర్పంచ్‌లు బాల్తి శ్రీను, సుశీల్, రమేష్‌రెడ్డి, నాయకులు సత్యం, తిప్పనబోయిన నాగరాజు, బొలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



త్రిపురారంలో ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం

## ఎమ్మెల్యే భగత్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

త్రిపురారం, నవవంబర్ 23: మండలంలోని పెద్ద దేవులపల్లిలో నాగార్జునసాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు కోసం గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఠాగూర్ బాలరాణి భాయ్, రాజారాంసింగ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండెబోయిన కోటేష్‌యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, నిడమనూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దైద రవి పాల్గొన్నారు.

### మైనార్టీలంతా సీఎం కేసీఆర్ వైపే

త్రిపురారం: మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, మైనార్టీలంతా కేసీఆర్ వైపే ఉన్నారని బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. నాగుల్‌మీరా, సయ్యద్, రఫీ, మన్సూర్, మౌలానా, అలీ, ఇమాం, మదార్, సుల్తానా, పర్వీన్, బీబీ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు గిరిజనుల మద్దతు

తిరుమలగిరి(సాగర్): బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే నోముల భగత్‌ను గెలిపిస్తాయని, గిరిజనుల మద్దతు బీఆర్ఎస్‌కే ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్ అన్నారు. గురువారం మండలంలోని జువ్విచెట్టుతండా, తిరుమలగిరి మండల కేంద్రంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య ప్రచారం నిర్వహించి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు భిక్షనాయక్, మండల ఉపాధ్యక్షుడు చవ్వా నాసర్‌రెడ్డి, రామాలయం చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగయ్య, ఉపసర్పంచ్ వల్లభాయ్ అంజయ్య, నాయకులు పగడాల సైదులు, రాంబాబు, ఆంజనేయులు, కోటిరెడ్డి పాల్గొన్నారు.



త్రిపురారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ శ్రేణులు



పెద్దదేవులపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### కాంగ్రెస్‌ను నమ్మితే మునుగుడే..

నిడమనూరు : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మితే నిండా మునుగుడే ఖాయమని వేంపాడు ఎంపీటీసీ చిలుమల సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెంగన్నగూడెం లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. అయోధ్య, బొమ్మిశెట్టి సుందరయ్య, చంద్రశేఖర్, గూడపూరి కొండల్, పొట్టెపాక హరిబాబు, సిరిమల్లె అంజయ్య, గూడపూరి క్రిష్ణ, కొండారు నర్సయ్య తదితరులున్నారు.



జువ్విచెట్టుతండాలో ప్రచారం చేస్తున్న ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నాగయ్య, నాయకులు



వెంగన్నగూడెంలో ప్రచారం చేస్తున్న వేంపాడు ఎంపీటీసీ సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు